నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం 22 మే 2025


# ప్రజల ప్రాణాలతో చెలగాటం..!

- కమిషన్ల కోసం కక్కుతి...
- సూర్యాపేటలో వైద్యం అంటేనే అమ్మో అంటున్న జనం
- వరుస ఘటనలతో బెంబేలెత్తుతున్న జిల్లావాసులు



**కోదాడ (నినాదం):** అనారోగ్యం బారిన పడి హాస్పిటల్ కు వెళ్ళి , ట్రీట్మెంట్ ఖర్చులు బిల్లులు చెల్లించినప్పుడు ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పిన సామెత గుర్తుకొస్తుంది. ఆ సామెత అక్షరాల నిజమేననిపిస్తోంది. ఆరోగ్యం అంటే ఐశ్వర్యమున్నట్లేనని నమ్మక తప్పని పరిస్థితి. ఎంత సంపాదించినా ఏదైనా రోగమొస్తే హాస్పిటల్ ఖర్చుల కింద హాస్పిటల్ యాజమాన్యాలు పీల్చి పిప్పిచేసినా జేబులు ఖాళీ చేస్తాయి. ల్యాండ్ మాఫియా, ఇసుక మాఫియా, అండర్ గ్రౌండ్ మాఫియా, ఇలా రకరకాల మాఫియా ఇల్లీగల్ గా దోచేస్తుంటే మెడికల్ మాఫియా మాత్రం లీగల్ గా రౌండ్ ది క్లాక్ రాజమార్గంలో దోచేస్తోంది. ఎవడడిగే వాడే లేదన్నట్లుగా ఈ మాఫియా పేదల జేబులు ఏమాత్రం కనికరం లేకుండా అడ్డగోలుగా కత్తిరించేస్తోంది.

**పేషెంట్ ప్రాణాలతో చెలగాటం..!**

పేషెంట్లకు నాణ్యమైన వైద్యం ఇవ్వాల్సిన బాధ్యతగలవారు... కమిషన్ కోసం స్కానింగ్ మాఫియాను పెంచుతున్నారా? అనే ప్రశ్నలు ప్రజలో నెలకొన్నాయి. వైద్యులే స్కానింగ్ మాఫియాకు వాహకులైతే... ఆరోగ్య పరిరక్షణ ఎవరిదని పలువురు జిల్లా బాస్ లను ఎండగడుతున్నారు. పేషెంటికి ఏ స్కానింగ్ అవసరమో అన్నదే ముఖ్యం కాదు... ఏ స్కానింగ్కు ఎన్ని రూపాయల షేర్ వస్తుందన్నదే కొంతమంది ప్రయివేటు డాక్టర్ల ప్రాధాన్యంగా నెలకొంది. పట్టణంలోని ప్రధానంగా ఒక స్కానింగ్ సెంటర్ కి ఎక్కువ పేషెంట్లు వస్తున్నారంటే... రిఫరల్ వెనుక "కమీషన్" ప్రేరణ ఉందనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ఇది కేవలం వాణిజ్య వికృత రూపం కాదు.... పేషెంట్ల ప్రాణాలతో ఆట ఆడారు స్కానింగ్ ద్వారానే పలు తీవ్రమైన వ్యాధులను గుర్తించి చికిత్స చేయాల్సి ఉంటే, అర్హత లేని టెక్నీషియన్లతో నకిలీ రిపోర్టులు వెలువడితే పేషెంట్ తప్పుదారి పడే ప్రమాదం ఉంది. అలాంటప్పుడు చికిత్సలో ఆలస్యం, అపహాస్యం కాదు... మరణాలకే దారి తీసే ప్రమాదం ఉంది. అవసరమైన చికిత్స అందించే బాధ్యత ఉన్న వైద్యులు ఆ బాధ్యతను వాణిజ్యానికి తాకట్టు పెట్టి ప్రయివేటు స్కానింగ్ మాఫియాలకు తలవంచినట్టైతే... అది మానవత్వానికి నేరం గత కొన్ని సంవత్సరాలుగా కొనసాగుతున్న ఈ దందాకు ప్రభుత్వ శాఖల మౌనం, పోలీసుల లంచం స్వీకారం, రాజకీయ అండ ప్రధాన కారణాలుగా నిలిచినట్లు బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ వ్యవస్థను నిర్మూలించేందుకు.. ప్రభుత్వం తక్షణమే ప్రత్యేకంగా విచారణ కమిటీ వేసి, దోషులను శిక్షించాలని అప్పుడే పేషెంట్ హక్కులకు గౌరవం చేకూరుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**రిఫరల్ మాఫియా...?**

జిల్లా కేంద్రంలో ఉన్న పలు ప్రయివేటు హాస్పిటల్ల డాక్టర్లు స్కానింగ్ కోసం ఓ సెంటర్ ను రిఫర్ చేస్తూ వచ్చారు.ఆ స్కానింగ్ సెంటర్ యజమాని ఈ డాక్టర్లకు పర్సెంటేజ్ లు ఇవ్వడం ద్వారా తమ వద్దకు రోగులను మళ్లించే వ్యవస్థను నిర్మించుకున్నాడు. ఈ 'రిఫరల్ మాపియా' వల్ల స్కానింగ్లు అనవసరంగా జరుగుతున్నాయి. పేషెంట్ల ఆరోగ్యం కంటే, వ్యాపారం మిన్న అనే స్థాయికి చేరింది. కమిషన్ కోసమే కొంతమంది ప్రయివేటు హాస్పిటల్ డాక్టర్లు పేషెంట్లను ఆ స్కానింగ్ సెంటర్ వైపు తరలించి నిలకడగా మాఫియాకు బలమైన మద్దతుగా నిలిచారు. ప్రత్యక్ష లాభం కోసం పేషెంట్ క్కు ఏ స్కానింగ్ అవసరం ఉందో లేదో చూడకుండా, ప్రీ-డిసైడెడ్ స్కానింగ్ లిస్టులు, క్వేరన్ చేయలేని ప్రిస్క్రిప్షన్లతో డయాగ్నొస్టిక్ బిజినెస్కు తెరలేపారు. కాగా రోగులు తక్కువ ధరకు చేసే స్కానింగ్ సెంటర్ లకు వెళ్లి టెస్టులు తీస్కొని సంబంధిత డాక్టర్ దగ్గరకు వెళ్ళితే రీపోర్టులు ఫెక్ అని కరెక్ట్ గా రీపోర్టు రావాలంటే పట్టణంలోని ఆ స్కానింగ్ సెంటర్ కు వెళ్లాలంటూ పలువురు డాక్టర్లు రిఫర్ చేసేవారు ఇలా తమ వంతు షేర్ తీసుకోవడమే లక్ష్యంగా పని చేయడం వల్ల ప్రజలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్రంగా నష్టపోయారు. అసలు స్కానింగ్ సెంటర్లో అర్హతలేని వ్యక్తులు స్కానింగ్ చేస్తుంటే, ఎందుకు కొంతమంది డాక్టర్లు రిఫర్ చేయాలి? ఇక్కడ స్పష్టంగా నైతిక విలువలు తాకట్టు పెట్టి, వ్యాపారపరమైన లాభమే ప్రామాణికంగా మారిందని ఆరోపణలు వస్తున్నాయి. అయితే ఇది ఇక్కడితో ఆగదు. కొంతమంది డాక్టర్లు గత కొన్ని సంవత్సరాలుగా రాజకీయ యూనియన్ నాయకులకు దగ్గరగా ఉండటం వల్ల వారి దందా యథేచ్ఛగా కొనసాగిస్తూ రోగులను అధిక ఫీజులు, టెస్టులు, స్కానింగ్ టెస్టుల పెరిటాదోచుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**- ప్రైవేట్ ఆసుపత్రి నిర్లక్ష్యం.. మరో గర్భిణి మృతి**

మోతే మండలం రాఘవపురం గ్రామానికి చెందిన అనూష అనే మహిళ మూడోసారి గర్భం దాల్చింది. ఈ క్రమంలో జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్సకోసం చేరగా స్కానింగ్లో ఆడశిశువు ఉన్నట్లు తేల్చి అబార్షన్ చేసేందు కు ప్రయత్నం చేశారు. దీంతో రక్తస్రావం తీవ్రమై పరిస్థితి విషమించడంతో హుటాహుటిన ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ ఆమె ఆదివారం మృతి చెందింది. వెంటనే యాజమాన్యం అక్కడికే వెళ్లి సెటిల్మెంట్ చేసి విషయాన్నీ బయటకు పొక్కకుండా మూసేశారు.గర్భిణీ మృతి చెందడంతో బాధిత కుటుంబంతో సెటిల్మెంట్ చేసి ఆసుపత్రిని రాత్రికి రాత్రే మూసేశారు. ఆసుపత్రి బోర్డులు తొలగించి పరారీలో ఉన్నట్లు సమాచారం.అబార్షన్ చేస్తూ మృతి చెందిన మహిళ ప్రాణానికి ఆసుపత్రి యాజమాన్యం ఖరీదు కట్టారు. రంగంలోకి దిగిన మధ్యవర్తులు బాధితుల కుటుంబంతో మాట్లాడి పోయిన ప్రాణం తిరిగి రాదు ఎంతో అంత సెటిల్ చేసుకోవాలని ఒప్పించి రూ.25 లక్షలకు ఒప్పించినట్లు సమాచారం.?

# అపరిశుభ్రతకు నిలయం జమ్మికుంట రైల్వే స్టేషన్

- కంపు కొడుతున్న టాయిలెట్స్
- ఆదాయం ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యం





**జమ్మికుంట ,మే 21 (నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా లోనే అతిపెద్ద వ్యాపార కేంద్రమైన జమ్మికుంట రైల్వే స్టేషన్ అపరిశుభ్రత కు నిలయంగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. జిల్లాలోని అతిపెద్ద వ్యాపార కేంద్రంగా ఉన్న జమ్మికుంట రైల్వే స్టేషన్ కు ప్రతినిత్యం వేలాది మంది జనం ప్రయాణం కొనసాగిస్తున్నారు.మార్కెట్ రంగంలో ఆసియా ఖండంలోనే రెండవ స్థానంగా పేరు పొందినది. కానీ పట్టణంలోని జమ్మికుంట రైల్వే స్టేషన్ లో మాత్రం అపరిశుభ్రత లోపం కళ్ళకు కట్టినట్టుగా కనిపిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారు. మార్కెట్ రంగంలో రెండవ స్థానంలో ఉన్న జమ్మికుంట పట్టణంలోని రైల్వే స్టేషన్ కు ఆదాయం ఉన్న అభివృద్ధి మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. జమ్మికుంట పట్టణం నుండి ప్రతిరోజు వేలాదిమందిగా ఇటు సికింద్రాబాద్ వైపు అటు బల్లర్ష వైపు ఈ రెండు రూట్ల లో ప్రయాణం చేస్తూ ఉంటారు. జమ్మికుంట రైల్వే స్టేషన్ ఎప్పటికీ రద్దీగా ఉంటుంది.కానీ రైల్వే స్టేషన్ అపరిశుభ్రంగా ఉండడాన్ని చూసి జమ్మికుంట పట్టణ ప్రజలు రైల్వే అధికారులు ఎందుకింత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ముక్కున వేలేసుకుంటున్నారు. రైల్వే స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచకపోవడంతో ప్రయాణించే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా రైల్వే స్టేషన్ ముందు ఉన్న జమ్మికుంట రైల్వే స్టేషన్ అని ఉన్న బోర్డు రాత్రి వేళలో లైటింగ్ లేకపోవడంతో ఇది రైల్వే స్టేషన్ లాగానే లేకపోవడం రైల్వే స్టేషన్ పరిధిలో భిక్షాటన చేసే కొంతమంది మల మూత్ర విసర్జన అక్కడే చేస్తూ అక్కడే పడుకోవడం సాయంత్రం అయితే రైల్వే స్టేషన్ పరిధిలో మద్యం సేవించడం, రైల్వే స్టేషన్ పరిధిలో రెండు మూడుసార్లు గంజాయిని విక్రయిస్తుండడంతో పోలీసులు వారిని పట్టుకున్నారు, ఎన్నో రకాల సమస్యలు ఒకటో నెంబర్ ప్లాట్ఫారం నుండి కొత్తపల్లికి వెళ్లేవారు ట్రాక్ పై అటు ఇటు రాకపోకలు సాగించడం ,ఈ మధ్యకాలంలో రైల్వే ట్రాక్ దాటుతున్న సమయంలో కొంతమంది ప్రమాదాలకు గురై చనిపోవడం జరిగింది. ఇలా రైల్వే స్టేషన్ పరిధిలో చాలా ప్రమాదాలు, అక్రమాలు దొంగతనాలు తరచూ జరుగుతుంటాయి. ఇన్ని సమస్యలు ఉన్న రైల్వే అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం ఇలా ఎన్నో రకాల సమస్యలు జమ్మికుంట రైల్వే స్టేషన్ లో ఉన్న రైల్వే అధికారులు దృష్టి సాదించకపోవడంపై కొంతమంది రైల్వే అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ సమస్యలపై రైల్వే అధికారులు వెంటనే స్పందించి జమ్మికుంట రైల్వే స్టేషన్ ను పరిశుభ్రంగా ఉంచి, అభివృద్ధిపై దృష్టి సాధించాలని జమ్మికుంట పట్టణ ప్రజలు అధికారులను కోరుతున్నారు.

**అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా రైల్వే స్టేషన్...**

ఒకవైపు కంపు కొడుతున్న టాయిలెట్ లతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే మరొకపక్క కొంతమంది వ్యక్తులు మహిళలు వాష్ రూమ్ కు వెళితే దొంగచాటుగా సెల్ఫోన్ ద్వారా వీడియోలు తీస్తున్నారని సమాచారం.? గత రెండు రోజుల క్రితం బీహార్ కు చెందిన ఒక వ్యక్తి జెంట్స్ టాయిలెట్ రూమ్ లోకి వెళ్లి అక్కడ ఉన్న లాటిన్ బేసిన్ పై నిలబడి పక్కనే ఉన్న స్త్రీల టాయిలెట్లోకి సెల్ఫోన్ ద్వారా వీడియోలు తీస్తూ దొరకగా అతనిని జమ్మికుంట పోలీసులకు అప్పగిస్తే వారు రైల్వే పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.? ఈ విషయంపై రైల్వే హెడ్ కానిస్టేబుల్ తిరుపతిని వివరణ కోరగా ఆ వ్యక్తిని మంచిర్యాల రైల్వే పోలీసులకు అప్పగించడం జరిగిందని విచారణ చేపడుతున్నామని తెలిపారు. ఇప్పటికైనా రైల్వే అధికారులు స్పందించి ప్రతినిత్యం రద్దీగా ఉండే జమ్మికుంట రైల్వే స్టేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించి ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

# హనుమాన్ దీక్ష పరులకు నీరు పంపిణీ

- విఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చల్లని నీరు పంపిణీ కేంద్రం ప్రారంభించిన అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి




**కరీంనగర్, మే 21(నినాదం న్యూస్) :** సమాజ సేవ చేయడం వలన ఎంతో తృప్తినిస్తుందని మరియు ఆ భగవంతుని ఆశీస్సులు అన్ని విధాలుగా మనకు ఉంటాయని విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు అల్ఫోర్స్ డా.వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లిలో హనుమాన్ దీక్షాపరుల, భక్తుల సౌకర్యార్థమై ఏర్పాటు చేసినటువంటి చల్లని నీరు పంపిణీ కేంద్రాన్ని దిక్షాపరులతో సభ్యులతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో మెదలాలని సోదర భావాన్ని పెంపొందించుకొని అభివృద్ధి వైపు పయనించేందుకు కృషిచేసి సమాజంలో ఇతరులకు ఆదర్శంగా ఉండాలని చెప్పారు. అంజన్న సేవలో తరించడం, స్వామివారికి, దీక్షాపరులకు సేవ చేయడం పూర్వజన్మ భావిస్తున్నామని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా స్వామివారి పెద్ద జయంతిని పురస్కరించుకుని పలు సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు. చిన్న హనుమాన్ జయంతికి కొండగట్టులో దీక్షాపరులకు మరియు భక్తులకు మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు. స్వామివారి జయంతి దేశవ్యాప్తంగా చాలా గొప్పగా నిర్వహిస్తారని, స్వామివారి యొక్క కార్యక్రమాలను చేపట్టడం ఎన్నో శుభ ఫలాలను ఇస్తుందని చెప్పారుహనుమాన్ దీక్షపరులకు, భక్తులకు సేవ చేయడం దేవునికి సేవ చేయడంగా భావిస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, దీక్షాపరులు, సిబ్బంది పాల్గొన్నారు.




# మహనీయుడి సేవలు మరువలేనివి

- భారత్లో సాంకేతిక విప్లవానికి నాంది రాజీవ్ గాంధీ
- నీలం మధు ముదిరాజ్
- చిట్కుల్లో ఘనంగా రాజీవ్ గాంధీ వర్ధంతి




**జిన్నారం/ పటాన్ చెరు మే 21 (నినాదం న్యూస్) :** దేశానికి సాంకేతికతను తీసుకుని వచ్చి ప్రపంచంలో టెక్నాలజీ విప్లవంలో భారత్ ను నిలిపింది రాజీవ్ గాంధీనేనని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు. రాజీవ్గాంధీ వర్ధంతి ని పురస్కరించుకుని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంపు కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో పేదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించి దేశ ప్రజల గుండెల్లో చిరకాలంగా నిలిచిన ఘనత మహనీయుడు రాజీవ్ గాంధీ సొంతమన్నారు.

### భరోసా కేంద్రం ఆకస్మిక తనిఖీ చేసిన

# పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం




**కరీంనగర్, మే 21(నినాదం న్యూస్) :** బుధవారం నాడు కరీంనగర్ కొత్తపల్లిలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. తెలంగాణ పోలీస్ శాఖలోని ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో గత డిసెంబర్ నెలలో ప్రారంభమైన ఈ కేంద్రం పనితీరును, బాధితులకు అందిస్తున్న సేవలను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ కేంద్రంలోని సిబ్బందితో మాట్లాడి, రికార్డులను పరిశీలించి, వాటిని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. బాధితులకు భరోసా కేంద్రంలో అందించే సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేసుల వివరాలను పరిశీలించిన ఆయన, నిందితులకు శిక్షలు పడేలా కృషి చేయాలని, బాధితులకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, లైంగిక వేధింపులకు గురైన మహిళలు, అసభ్యకరమైన లైంగిక ప్రవర్తనకు లోనైన పిల్లలకు పోలీస్ స్టేషన్లు, ఆసుపత్రులకు దూరంగా సురక్షితమైన వాతావరణంలో చేయూత అందించేందుకే తెలంగాణ రాష్ట్ర పోలీసుశాఖ, ఉమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా అన్ని కమిషనరేట్ మరియు జిల్లాల్లో ఈ భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. బాధితులకు సేవలందించ డంలో భరోసా కేంద్రాల ఏర్పాటు మంచి సత్ఫలితాలనిస్తోందని, లైంగిక వేధింపుల కేసుల్లో శిక్షల శాతం పెరిగిందని ఆయన వివరించారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్ శ్రీలత, ఎస్సై అనూష తదితర సభ్యులు పాల్గొన్నారు.

### ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన

# టోల్ గేట్ను వెంటనే తొలగించాలి



**చెన్నూర్ మే 21 (నినాదం న్యూస్) :** చెన్నూరు మండలం కిష్టంపేట వై జంక్షన్ వద్ద బిజెపి నాయకులు నిరసన చేపట్టారు వై జంక్షన్ వద్ద ఫారెస్ట్ అధికారులు ఏర్పాటు చేసిన టోల్గేట్ తొలగించాలని బిజెపి శ్రేణులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు.. ఫారెస్ట్ మరియు పోలీసు అధికారులు ధర్నా వద్దకు వచ్చి నచ్చజెప్పడంతో ధర్నాలు విరమించుకున్న బిజెపి శ్రేణులు అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ గ్రీన్ టాక్స్ పేరిట సరస్వతి పుష్కరాలకు వెళ్లే వాహనాలకు 50 రూపాయలు చొప్పున ఫస్ట్ ట్రాక్ ద్వారా ప్రజల వద్ద వసూళ్లకు పాల్పడుతున్నారని తీవ్రంగా మండిపడ్డారు 63వ జాతీయ రహదారి చెన్నూరు నుండి మంచిర్యాల అడవి ప్రాంతం లో అసలు వన్యప్రాణులే లేవు కానీ వన్యప్రాణుల పేరుట టూల్ ట్యాక్స్ వసూలు చేయడం చాలా సిగ్గుచేటు అని తెలిపారు వెంటనే వసూళ్లు ఆపకుంటే ఈ టూల్ ప్లాజా ధ్వంసం చేస్తామని బిజెపి నాయకులు హెచ్చరించారు..

### నూతన వధూవరులను

# ఆశీర్వదించిన భీమ్ భరత్



**చేవెళ్ల మే 21 (నినాదం న్యూస్):** చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ శంకరపల్లి నవపేట్ మండలాలలో పలు శుభకార్యాలకు చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జ్ ఫామైన భీమ్ భారత్ పాల్గొన్నారు.చేవెళ్ల మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో పద్మావతి ఫంక్షన్ హాల్ లో జరుగుతున్న వివాహానికి హాజరై నూతనంగా వధూ వరులను ఆశీర్వదించారు. అనంతరం చేవెళ్ళ ఎం కె ఆర్ ఫంక్షన్ లో చేవెళ్ళ మాజీ ఎం పి టి సి రాములు గారి బంధువుల వివాహ కార్యక్రమంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. చేవెళ్ళ మండల కేంద్రంలో నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. వికారాబాద్ లో బసంత్ ఫంక్షన్ హాల్ లో వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు నవాబ్ పెట్ మండల మాదారం మల్లేష్ వారి బంధువుల వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో పిల్ల పాపలతో ఉండాలని మనసారా ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలోమొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య కేబుల్ రాజు విఠల్ ఎంపీటీసీ గణేష్ బిక్షపతి రంగా రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు,సర్పంచ్ శైలజ ఆగి రెడ్డి గారు, చేవెళ్ళ పి ఎ సి ఎస్ చైర్మన్ దేవర సమత వెంకట్ రెడ్డి చేవెళ్ళ మాజీ ఉపసర్పంచ్ శ్రీను, గూడూరు మహేష్ తదితర నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### రాజీవ్ గాంధీ చిత్రపటానికి నివాళులర్పించిన పరమేశ్వర్ రెడ్డి



**నాచారం, మే 21 ( నినాదం న్యూస్ ) :** రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా నాచారం డివిజన్ నాచారం చౌరస్తా లో వి.ఎస్ ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి.క్రిష్ణా రెడ్డి, రఘుపతి రెడ్డి, రామ్ రెడ్డి, ఎం.శ్రీనివాస్ రెడ్డి, టోపిక్, కన్న, చిలుకనగర్ మాజీ అధ్యక్షులు బాలరాజు, రామక్రిష్ణ, అజీమ్, సుధాకర్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు నరేష్, ఫిరోజ్, ఈసుప్, ప్రవీణ్, ఈజామ్, మహిళా అధ్యక్షురాలు ఉమ, షినాజ్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, నిజాం, కృపాకర్, కాపి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ
22 మే 2025


## భీమదేవరపల్లి మండలానికి నూతన తహశీల్దార్

- ఇప్పుడైనా పెండింగ్ ఫైళ్ళకు మోక్షం కలిగేనా ..?

**భీమదేవరపల్లి, మే 21 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల నూతన తహసిల్దార్ గా బి.రాజేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. వరంగల్ జిల్లా నుంచి బదిలీపై రాగా ఇక్కడ పనిచేసిన తహశీల్దారు ప్రవీణ్ కుమార్ కలెక్టర్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం బదిలీపై వెళ్లిన ఎమ్మార్వో ధరణి పోర్టల్ లో అవకాశం ఉన్న రైతుల సమస్యలు పరిష్కారించండంలో విఫలమయ్యారనే ఆరోపణలు ఉన్నాయి. డిజిటల్ సైన్ లేని భూ రికార్డులు ముట్టుకోక పోవడంతో చాలా దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్ల జారీలో ఆలసత్వం వహించడంతో మండల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ధరణి స్థానంలో భూ భారతి పోర్టల్ తీసుకువచ్చే క్రమంలో పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేయాలని ఆదేశాలు ఇచ్చి లాగిన్ కు అవకాశం ఇచ్చినప్పటికీ క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లకుండానే అనేక ఫైళ్లను రిజెక్ట్ చేశారని తహసిల్దార్ ప్రవీణ్ కుమార్ పై విమర్శలు ఉన్నాయి. వారసత్వంగా పట్టా చేయవలసిన భూములపై ఏ చిన్న పొరపాట్లు ఉన్న వాటిని నాటి తహసిల్దార్ పక్కనపెట్టారు. బదిలీపై వచ్చిన తహసిల్దార్ రాజేష్ పెండింగ్ ఫైళ్లను క్లియర్ చేస్తారో, లేక గత తహసిల్దార్ లాగానే వ్యవహరిస్తారో మండల ప్రజలు వేచి చూస్తున్నారు.

## మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేయాలి

- కొత్త గోదాం, మార్కెట్ యార్డ్ మరమ్మతులకి ప్రతిపాదనలు తయారుచేయండి
- మార్కెట్ యార్డ్ స్థలం అక్రమించకుండా పటిష్టమైన చర్యలు ఏర్పాటు....
- రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి





**హుజూర్‌నగర్, మే 21 (నినాదం న్యూస్):** మార్కెట్ అభివృద్ధికి అందరం కృషి చేసి రైతులకి, ప్రజలకి మెరుగైన సేవలు అందజేయాలని రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.బుధవారం హుజూర్ నగర్ పట్టణం లోని మార్కెట్ యార్డ్ కమిటీ తో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తో కలిసి రాష్ట్ర నీటి పారుదల పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మార్కెట్ యార్డ్ లో కొత్త గోదాం నిర్మించుటకి అలాగే పాత గోదాం మరమ్మత్తులకి ప్రతి పాదనలు తయారు చేయాలని తెలిపారు.మేళ్లచెర్వు, చింతలపాలెం మండలాలలో సబ్ గోదాంలు నిర్మించుటకు స్థలం అన్వేషించాలని అధికారులకి ఆదేశించారు. మార్కెట్ కమిటీ సభ్యులు ఖమ్మం, మిర్యాలగూడ, జగ్గయ్యపేట, సూర్యాపేట మార్కెట్ యార్డులని పరిశీలించి రైతులకి, సమాజానికి ఉపయోగపడే ఎ పనికైనా సహకరిస్తానని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.మార్కెట్ యార్డ్ స్థలం, సివిల్ సప్లై గోదాం స్థలం లు ఆక్రమణ కి గురి కాకుండా కమిటీ సభ్యులు, అధికారులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధిక అరుణ్ కుమార్ దేశముఖ్,ఆర్డీవో శ్రీనివాసులు,జిల్లా మార్కెటింగ్ అధికారి నాగేశ్వరశర్మ,తహసీల్దార్ నాగార్జున రెడ్డి, అధికారులు, సిబ్బంది,మార్కెట్ కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హెలికాప్టర్ ఎమర్జెన్సీ ల్యాండింగ్



**కోదాడ,మే 21 (నినాదం న్యూస్):** సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనకు మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి ఏర్పాట్లు చేసుకున్నారు. ఇందుకోసం హైదరాబాద్ నుండి ప్రత్యేక హెలికాప్టర్ లో మంత్రి ఉత్తమ్ బయలుదేరారు. కోదాడ సమీపంలోకి రాగానే వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. ఒక్కసారిగా మబ్బులు కమ్ముకోవడం, సన్నపాటి వర్షం కూడా ప్రారంభమైంది. కమ్ముకున్న మబ్బులు, గాలివాన నేపథ్యంలో ఫైలట్ అప్రమత్తమయ్యారు.వాతావరణ శాఖ సూచన మేరకు ఉత్తమ్ ప్రయాణిస్తున్న చాపర్ను కోదాడలో అత్యవసర ల్యాండింగ్ చేశారు. అయితే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుండి నేరుగా సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మండలం మేళ్లచెరువులో హెలికాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉంది. కాగా, మంత్రి కోదాడ నుంచి హుజూర్ నగర్ కు రోడ్డు మార్గంలో వెళ్లిపోయారు. యధావిధిగా తన పర్యటనను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనసాగించారు.వాతావరణ శాఖ సూచన మేరకు ఉత్తమ్ ప్రయాణిస్తున్న చాపర్ ను కోదాడలో అత్యవసరంగా లాండింగ్ చేశారు. అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో రాజీవ్ శాంతినగర్ లిఫ్ట్ ఇరిగేషన్ పై సమీక్ష సమావేశం కార్యక్రమానికి హాజరుకావాల్సి ఉండగా వాతావరణం అనుకొనించకపోవడంతో ఈ కార్యక్రమాన్ని సైతం వాయిదా వేశారు.

# ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు





- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి
- పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు

**వైరా, మే 21 (నినాదం న్యూస్):** వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్ ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని అలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా ఉషారాణి, సాయి ప్రణీత్ ల దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్, పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. జిల్లా వ్యాప్తంగా ఆధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు. కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు.ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఆయిల్ ఫేడ్ సంస్థపై..
# తప్పుడు ప్రచారం





- ఆయిల్ ఫామ్‌పై తప్పుడు ప్రచారం మానుకోండి..
- తెలంగాణ ఆయిల్ ఫామ్ మంచి మొక్కలనే పంపిణీ చేస్తుంది..
- ప్రైవేటు సంస్థల చెప్పుడు మాటలు వినకండి...
- దమ్మపేట ఆయిల్ ఫామ్ రైతులు..

**దమ్మపేట, మే 21(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్టంలో ప్రతిష్టాత్మక సంస్థగా ఆయిల్ ఫామ్ రంగంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఆయిల్ ఫామ్ రైతుల్ని వివిధ కార్యక్రమాల ద్వారా ప్రోత్సహిస్తూ సాగు ప్రక్రియలో మార్గ నిర్దేశం నాణ్యమైన మొలకల పంపిణీ సబ్సిడీతో తాజా పండ్ల గుత్తులకు మార్కెట్ లింకేజీని కల్పించడం రాష్టంలో ఆయిల్ ఫామ్ సాగు విస్తరించాలని లక్ష్యంతో రైతులకు అత్యధిక ధరలు ప్రోత్సాహాలు సబ్సిడీలు అందిస్తుందని. తెలంగాణ ఆయిల్ ఫెడ్ ఆయిల్ ఫామ్ నెలల్లో నూనె శాతం 19.42 శాతం సాధించిందని, దీని ప్రభావం వల్ల రైతులకు అత్యధిక ఆయిల్ ఫామ్ గెలకు ధర పలికింది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కేంద్రంతో పలుమార్లు మాట్లాడి ఆయిల్ ఫామ్ మద్దతు ధర ప్రస్తుతం 21 వేలకు చేరింది. ఇది దేశంలోనే అగ్రస్థానంలో వచ్చిందని ఇది రైతు జీవన ప్రమాణాన్ని పెంచడంలో గణనీయమైన పాత్ర పోషించింది. అయితే ఈ విజయానికి వ్యతిరేకంగా కొన్ని ప్రైవేటు కంపెనీలు తక్కువ ఆయిల్ ఫామ్ గెలలు నూనె శాతం ఓఐఆర్ తో తక్కువ ధర చెల్లింపు కోసం తప్పుడు ప్రచారాన్ని వ్యాపింప చేస్తున్నారని ఇది సంస్థ ఖ్యాతిని దిగజార్చడమే కాకుండా నిబద్ధత కలిగిన చిన్న సన్న కారు రైతులను నిరుత్సాహ పరుస్తుందని దమ్మపేట ఆయిల్ ఫామ్ రైతులు పేర్కొన్నారు.

**తెలంగాణ ఆయిల్ ఫామ్ మంచి మొక్కలనే పంపిణీ చేస్తుంది...**
**ఏఎంసీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్చుతరావు...**

తెలంగాణలో ఆయిల్ ఫామ్ మంచి ముక్కలనే పంపిణీ చేస్తుందని ప్రత్యేకంగా గిరిజన గ్రామీణ ప్రాంతాలలో రైతులకు ప్రత్యక్ష లాభాలు అందిస్తుందని దమ్మపేట రైతులు తెలియజేశారు. మా తోటల్లో కూడా కొన్ని పోతు మొక్కలు సహజంగా ఉంటాయి కానీ గత 30 ఏళ్లుగా థాయిలాండ్, ఇండోనేషియా, మలేషియా, వంటి దేశాల నుండి నమ్మకమైన సరఫరదారుల నుంచి మొలకలు దిగుమతి చేస్తుంది. ఈ ప్రక్రియను భారత ప్రభుత్వం వ్యవసాయ శాఖ లోని ఎగ్జిమ్ కమిటీ ప్లాంట్ క్యారం టైన్ అధికారులు ఆంధ్రప్రదేశ్ రాష్టంలోని పెదవేగి లోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ పామ్ ఆయిల్ రీసెర్చ్ సెంటర్ ఐఐఓపిఆర్ కేంద్రంలో పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. ఈ కేంద్రంలో ఆయిల్ ఫామ్ విత్తనాలపై ప్రయోగాలు చెద్దా కమిటీ నివేదిక 2006 సిఫార్సుల ప్రకారం నిర్వహించారు. ఆయిల్ ఫామ్ నర్సరీలు ప్రభుత్వ ప్రామాణిక ఆపరేటింగ్ విధానం మేరకు నిర్వహిస్తూ అధికారుల పరిశీలన అనంతరం 12 నెలల తర్వాత విడుదల ఆర్డర్ ద్వారా రైతులకు ఆరోగ్యకరమైన మొలకలు పంపిణీ చేస్తుంది. నాణ్యత ప్రమాణాలు లేని మొలకలను తొలగిస్తూ ఆరోగ్యకరమైన మొలకలే పంపిణీ చేస్తుంది. రైతులకు 2018,19 లో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 7069 మంది రైతులు 34వేల 720 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను పండిస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా లో దాదాపు అన్ని మండలాల్లో పామాయిల్ సాగు పెరిగింది జిల్లాకు చెందిన మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఫామ్ ఆయిల్ పంటను కొన్ని దశాబ్దాల కిందనే స్వయంగా సాగు చేస్తున్న విషయం తెలిసిందే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ ఆయిల్ పంటకు ఆయనే బ్రాండ్ అంబాసిడర్ గా రాష్టంలో ఏ జిల్లాకి వెళ్లిన రైతులను ఆయిల్ ఫామ్ పంటను సాగు చేయాలని ప్రచారం చేస్తున్నారు. దీనికి అనుగుణంగా రాష్టంలో ప్రతి జిల్లాలో ఆయిల్ ఫామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు కంకణం కట్టుకున్నారు. దమ్మపేట మండలంలో ఒకరిద్దరు రైతులు పది పదిహేను పోతు మొక్కలు చూపించినప్పటికీ సహజంగా ఒక ఎకరానికి ఐదు పది మొక్కలు పోతు మొక్కలు ప్రతి చేలో ఉండటం సహజమని గిరిజన రైతులు సొసైటీ వైస్ చైర్మన్ కట్టం ఎర్రప్ప, మాజీ సర్పంచ్ ఆళ్ల జంగం, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ వైస్ కోయ్యల అచ్యుతరావు పత్రికా విలేకరుల సమావేశంలో తెలియజేశారు.

## టీజీ ఆర్ జెఎస్‌సి ఫలితాలలో జయ ప్రభంజనం

**కోదాడ,మే 21 (నినాదం న్యూస్):** ఈ నెల 10న తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన టి జీ ఆర్ జె ఎస్ సి పరీక్షలో కోదాడ జయ పాఠశాలకు చెందిన ఇఫ్రా తస్నీమ్ రాష్ట్ర స్థాయిలో 150 మార్కులకు గాను 138 మార్కులు సాధించి 4వ ర్యాంకు సాధించింది. ఈ పరీక్ష రాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాలోని 301 కేంద్రాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా తస్నీమ్ ను కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ అభినందించారు.ఇంతటి ఘనత సాధించిన తమ విద్యార్థిని విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను పాఠశాల కరస్పాండెంట్ జయ వేణుగోపాల్ డైరెక్టర్లు బింగి జ్యోతి, జెల్లా పద్మలు మరియు ప్రధానోపాధ్యాయులు చిలువేరు వేణు అభినందించారు.



## మంత్రి ఇలాఖాలో ఇసుక దందా

- ట్రాక్టర్ ఇసుక ఐదు వేలు
- ఇసుక దందాల పట్ల దృష్టి సారించాలి
- బిఆర్ఎస్ నియోజవర్గ నాయకుడు రాపోలు నవీన్‌కుమార్





**హుజూర్‌నగర్ (గరిడేపల్లి), మే 21(నినాదం న్యూస్):** రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇలాకాలో ఇసుక దందా జోరుగా సాగుతుందని బిఆర్ఎస్ నియోజవర్గ నాయకుడు రాపోలు నవీన్ కుమార్ అన్నారు. హుజూర్నగర్ నియోజకవర్గం లో గరిడేపల్లి,పాలకవీడు, నేరేడుచర్ల మండలాలలో జరుగుతున్న ఇసుక దందాల చూస్తుంటే సామాన్య, మధ్యతరగతి మనుషులకు కళ్ళు బైర్లు కబుతున్నాయని, తక్షణమే తమరు దృష్టి సారించి ఇసుక దందాలు అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. ఇల్లు కట్టేందుకు సుమారు లక్ష రూపాయలకు పైగా ఇసుకకే ఖర్చు కావడం చూస్తుంటే ఇల్లు కట్టుకోవాలన్న ఆలోచన సామాన్య మధ్య తరగతి ప్రజలు విరమించుకుంటున్నారు అని ఇది ఇందిరమ్మ పాలన,ప్రజా పాలన అని రోజూ మంత్రులు ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్తున్నారే కానీ క్షేత్రస్థాయిలో పరిశీలన చేస్తే అవినీతి అక్రమాలకు అంతే లేకుండా పోతుంది ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఒకపక్క ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యం ఎక్కువైందని మరోపక్క అధికారులు చేతికి అందినంత దోచుకుంటున్నారని ఇదెక్కడి ప్రజాపాలన ఇప్పుడు అధికారం పోతే భవిష్యత్తులో ఇక కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాదని స్థానిక నాయకత్వానికి అర్థము అయినందున,అయిన కాడికి దోచుకునేందుకు ప్రయత్నం చేస్తున్నారని ఇది మీ పార్టీకి ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన హితవు పలికారు. ఈదంతా ఇలాగే కొనసాగితే రానున్న కొద్ది రోజుల్లో ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీ వర్గాలతో కలిసి ప్రత్యక్షంగా ఉద్యమించేందుకు తగు కార్యాచరణ రూపొందిస్తామన్నారు.ఈ సమావేశంలో బిఆర్ యస్ నాయకులు ఇంజమూరి రాజేష్,మైనారిటీ సెల్ అధ్యక్షులు ఎండీ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.